Series &RQPS/S

**SET-4**

Q.P. Code **7/S**

Roll No. | | | | | | | | |

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

**గమనిక**

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **19** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(III) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

**NOTE**

(I) Please check that this question paper contains **19** printed pages.

(II) Please check that this question paper contains **14** questions.

(III) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(IV) **Please write down the serial number of the question in the answer-book before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 80*

**General Instructions :**

(i) Question paper is divided in 4 Sections.

(ii) It has 14 questions.

(iii) **Section A** has 2 questions from 1 to 2.

(iv) **Section B** has 3 questions from 3 to 5.

(v) **Section C** has 1 question from 6 to 6.

(vi) **Section D** has 8 questions from 7 to 14.

(vii) Attempt questions as per specific instructions.

(viii) Write Question No. in answer book before attempting it.

**సాధారణ సూచనలు :**

(i) ప్రశ్నపత్రంలో 4 విభాగాలున్నాయి.

(ii) ఇందులో 14 ప్రశ్నలున్నాయి.

(iii) **విభాగం ఎ** లో 1 నుండి 2 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.

(iv) **విభాగం బి** లో 3 నుండి 5 వరకు మొత్తం 3 ప్రశ్నలున్నాయి.

(v) **విభాగం సి** లో 6 నుండి 6 వరకు మొత్తం 1 ప్రశ్న ఉంది.

(vi) **విభాగం డి** లో 7 నుండి 14 వరకు మొత్తం 8 ప్రశ్నలున్నాయి.

(vii) ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.

(viii) జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం ఎ (Section A)

**1.** ఈ క్రింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించండి : *6×1=6*

(అ) క్రీ.శ. 1550లో తంజావూరు నాయకరాజ్య స్థాపన జరిగినను రఘునాథ నాయకుని కాలము వరకు సాహిత్యలత మొగ్గ తొడగలేదు. రఘునాథ నాయకుడు (క్రీ.శ. 1613-1631) అచ్యుతప్ప నాయకుని నందనుడు, తంజావూరు నాయకరాజులలో మూడవవాడు. ఇతడు కదన విజయములలో, కవిపండిత పోషణలో సరస సాహితీ సృష్టిలో, సంగీతవిద్యా ప్రావీణ్యములో విశిష్టాద్వైత మతాభినివేశంలో, పరమత సహనంలో శ్రీకృష్ణదేవరాయలతో పోల్చదగినట్టి రాజకవి. రఘునాథనాయకుడు తెలుగులో చాలా గ్రంథములను రచించాడు. లభ్యమైన అతని కృతులలో వాల్మీకి చరిత్ర, రఘునాథ రామాయణము, శృంగార సావిత్రి అనునవి ప్రబంధాలు. నలచరిత్ర ద్విపద కావ్యము. రఘునాథ రామాయణము వాల్మీకి రామాయణమునకు సంగ్రహానువాదము. ఈతని ఆస్థానంలో వెలసిన రామభద్రాంబ, మధురవాణి ప్రఖ్యాత కవయిత్రులు.

రఘునాథ నాయకుని ఆస్థాన కవులలో విద్వత్కవి కృష్ణాధ్వరి. రఘునాథభూపాలీయము, నైషధ పారిజాతీయము శృంగార సంజీవని, కల్యాణకౌముదీ కందర్ప నాటకము, తాళచింతామణి మొదలైనవి ఈయన కృతులు. నైషధ పారిజాతీయము నాల్గు ఆశ్వాసముల ద్వ్యర్థి కావ్యము. ఇందు నలచరిత్రయు, పారిజాతాపహరణ కథయు జోడింపబడినవి. ఈ రెండు కథలను సమానాంతరముగా సాగించుటలో కృష్ణాధ్వరి చూపిన నేర్పు, పాండిత్యము అనన్యసామాన్యములైనవి. ద్వ్యర్థి కావ్య నిర్మాణ నైపుణ్యమున

ఈతడు పింగళిసూరన, భట్టుమూర్తులను కూడా మించినాడని విమర్శకుల అభిప్రాయము. సుకుమార శైలీవిన్యాసములతో, మనోహర వర్ణనలతో కూడిన రచన ఇది. రఘునాథభూపాలీయము ప్రతాపరుద్రీయము వలె కావ్యస్వరూప రస ధ్వన్యలంకారాదులను తెల్పు లక్షణ గ్రంథము. సరసాగ్రేసర చక్రవర్తిగా పేరొందిన కవిచౌడప్ప, ప్రతిపద్య చమత్కృతిగా విజయవిలాస ప్రబంధమును రచించిన చేమకూర వేంకటకవి కూడా వీరి ఆస్థానంలోని కవులే.

**ప్రశ్నలు :**

(i) తంజావూరు నాయక రాజులలో శ్రీకష్ణదేవరాయలతో పోల్చదగినవాడు ?

(A) అచ్యుతప్ప నాయకుడు

(B) రఘునాథ నాయకుడు

(C) విజయరాఘవ నాయకుడు

(D) ప్రౌఢదేవరాయలు

(ii) రఘునాథ నాయకుని ఆస్థానంలో కవయిత్రి ?

(A) లక్కమాంబ (B) రామభద్రాంబ

(C) మధురవాణి (D) (B) మరియు (C)

(iii) ప్రతిపద్యంలో ఏదో ఒక చమత్కారం ఉండేలా రచించగల కవి ?

(A) కవిచౌడప్ప

(B) కృష్ణాధ్వరి

(C) చేమకూర వేంకటకవి

(D) రఘునాథ నాయకుడు

(iv) విమర్శకుల దృష్టిలో ద్వ్యర్థి కావ్య నిర్మాణ నైపుణ్య కవి ?

(A) భట్టుమూర్తి (B) పింగళిసూరన

(C) కృష్ణాధ్వరి (D) పైవారందరూ

(v) ద్వ్యర్థి కావ్యం అంటే ?

(A) వ్యాఖ్యానంతో కూడిన కావ్యం

(B) అనువాదకావ్యం

(C) రెండు అర్థాలు వచ్చేలా రచించిన కావ్యం

(D) పైవేవీ కావు

(vi) రఘునాథ భూపాలీయము అనేది ఒక

(A) చారిత్రక కావ్యము

(B) శృంగార కావ్యము

(C) కల్పిత ప్రబంధము

(D) లక్షణ గ్రంథము

**లేదా (OR)**

(ఆ) అలుగురాజు జ్యేష్ఠపట్టి నలగామరాజు. తండ్రి తర్వాత పల్నాడు గద్దె నెక్కాడు. అలుగురాజుకు సతులు ముగ్గురు. నలగామరాజు తొలి భార్య సంతానం. పెదమలిదేవుడు, పినమలిదేవుడు. బాల మలిదేవుడు, జుట్టిరాజు, పెరుమాళ్ళరాజు, కామరాజు ద్వితీయ కళత్రానికి జన్మించారు. పల్నాటి రాజ్యంలోని చిట్టిగామాలపాడులో రామిరెడ్డి ఒక కర్షకుడు, నిస్సంతు. ఒకనాడు పొలాన్ని దున్నుతుంటే పసిబిడ్డరోదన పొదలోనుండి విన్పించింది. వెంటనే ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్ళాడు. ఆ దంపతులు ఆ బిడ్డను తమ అదృష్టంగా భావించారు. నాగేంద్రుని

వరప్రసాదం వల్లనూ, నాగలి దున్నుతూ ఉంటేనూ ఆ బిడ్డ తమకు దొరికింది కనుక నాగమ్మ అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగారు. బాల్యమంతా నాగమ్మ అడింది అటగా పాడింది పాటగా పెరిగింది. యుక్తవయసు రాగానే ఆమెకు పెళ్ళి చేశారు. విధి వక్రించి కొంతకాలానికే నాగమ్మ భర్తకు నూరేళ్ళు నిండాయి. ధైర్యం కోల్పోకుండా వితంతువైన నాగమ్మ చదువుతోపాటు కత్తిసాము విలువిద్య వంటి యుద్ధవిద్యలు నేర్చుకుంది.

ఒకరోజు నలగామరాజు తన సేనతో చిట్టిగామాలపాడు సమీపాన గల అడవికి వేటకు వెళ్ళాడు. అలసి విశ్రాంతి తీసుకోబోయే సమయంలో ఒక బెబ్బులి మీదకు రాసాగింది. ఆయుధం అందుకునే సమయం లేదు. ఇంతలో విచిత్రంగా అమ్మొకటి సూటిగావచ్చి దాని గుండెల్లో గుచ్చుకుంది. తనప్రాణదాత ఎవరు ? అని నలగాముడు శరమొచ్చిన దిక్కుకేసి చూశాడు. మరొక విస్మయం. ఆమె ఒక కర్షక వనిత. రాజ ప్రశంసలందుకున్న నాగమ్మ తమకున్నంతలో వారికి రుచికరమైన భోజనం పెట్టి వారిని సాగనంపింది. నలగాముడు రాజధాని గురజాల చేరగానే పరిపాలనలో సలహాలివ్వటానికి ముఖ్యపట్టణం రమ్మని ఆహ్వానమంపాడు. ఇంకేముంది ? నాగమ్మ పని రొట్టెవిరిగి నేతిలో పడ్డట్టయింది. వెంటనే నాగమ్మ నలగాముని ఆంతరంగిక పరివారంలో చేరింది. సలహాలివ్వటంతోపాటు మెల్లగా అధికార పగ్గాలు చేపట్టడానికి పావులు కదిపింది. తనకు అనుకూలురైన వారిని చాపకింద నీరులా కీలక పదవుల్లో నియమించింది. రాజును కీలుబొమ్మను చేసింది. సచ్ఛీలుడైన మంత్రి బ్రహ్మనాయుడుపై కొండెములు చెప్పి, అనుమానాలు రేకెత్తించి, ద్వేషము కల్పించి అతనిని పదవీచ్యుతుణ్ణి చేయటంలో విజయం సాధించింది.

**ప్రశ్నలు :**

(i) యుక్తవయస్సులో నాగమ్మకు వచ్చిన కష్టమేమి ?

(A) దురదృష్టం వెంటాడడం

(B) పెళ్ళి జరగడం

(C) భర్త చనిపోవడం

(D) యుద్ధం చేయాల్సి రావడం

(ii) నాగమ్మ నలగాముని ఎందుకు రక్షించింది ?

(A) రాజును పెళ్ళి చేసుకోవడానికి

(B) రాజ్యం కోసం

(C) పదవికోసం

(D) పైవేవీ కావు

(iii) నలగాముడు నాగమ్మ రుణం ఎలా తీర్చుకున్నాడు ?

(A) ఆభరణాలు, కానుకలతో

(B) రాజ్యాధికారమిచ్చి

(C) ఆంతరంగిక పరివారంలో స్థానమిచ్చి

(D) పైవన్నీ

(iv) బ్రహ్మనాయుడు పదవీచ్యుతుడెలా అయ్యాడు ?

(A) తనపై అబద్ధాలు చెప్పడం వల్ల

(B) అనుమానాలు కల్పించడం వల్ల

(C) తనపై ద్వేషం కలిగించడంవల్ల

(D) పైవన్నీ

(v) 'రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది' అనే సామెతకు అర్థమేమిటి ?

(A) రొట్టెకు అదృష్టం కలగడం

(B) అవకాశం, అదృష్టం కలిసి రావడం

(C) రాజు ప్రాణం కాపాడే అవకాశం దక్కడం

(D) పైవేవీ కావు

(vi) 'చాపకింద నీరులా' అంటే

(A) కంటికి కనిపించకుండా వచ్చే నీరు

(B) పనికిరాకుండా పోయిన కార్యం

(C) చేజారిన రహస్యం

(D) మనకు తెలియకుండా వచ్చే ప్రమాదం

**2.** ఈ క్రింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించండి : *6×1=6*

(అ) ఉత్తమ వ్యక్తిత్వాన్ని సంతరించుకోవాలంటే జీవితంలో కొన్ని పద్ధతుల్ని, సూత్రాల్ని తప్పనిసరిగా ఆచరించాలి. పెద్దలు తరచుగా చెప్పే సామెతలు జీవనానుభవంనుంచి వడకట్టినవే. ఆయా కాలాల్లోని కవులు రచించిన సుభాషితాలు, నీతిశతకాలు, మహనీయులు చెప్పిన సూక్తులు వ్యక్తిత్వ వికాసానికి బాగా ఉపకరిస్తాయి. వ్యక్తినిబట్టే సమాజం, జాతి, దేశ భవిష్యత్తులు నిర్మాణమౌతాయని గుర్తుంచుకోవాలి. జీవితంలో ఉన్నతపథాలకు చేరుకోవాలంటే ప్రధానంగా లక్ష్యం, దృక్పథం, ప్రణాళిక, పరిశ్రమ, ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, వైఖరి, ప్రవర్తన, చొరవ, స్వస్థత అనే పది సూత్రాల్ని ఆచరణలో భాగం చేసుకోవాలి.

తాము సాధించదలచుకున్న లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకోవాలి. వీలయినంతవరకు అస్పష్టత ఉండకూడదు. మరీ పరిమిత లక్ష్యం కాకూడదు. ఉన్నతమైనదై ఉండాలి. ఆచరణ సాధ్యంగా ఉండాలి. అభిరుచికి అనుగుణంగా ఉండాలి. లక్ష్యాన్ని సాధించాలనే బలమైన సంకల్పం ఉండాలి. చెక్కుచెదరని ఉక్కు సంకల్పం అవసరం. దీన్నే 'వజ్రసంకల్పం' అన్నారు పెద్దలు. లక్ష్య సాధనలో కీలకమైంది పట్టుదలే.

సరైన దృక్పథం కలిగి ఉండాలి. వ్యవస్థలను, వ్యక్తులను అర్థం చేసుకోగలిగే దృష్టి అలవరుచుకోవాలి. ఎదురయ్యే సమస్యలను లోతుగా విశ్లేషించుకోవాలి. ఎవరి జీవితాన్నైనా మార్చేవి వారి ఆలోచనలే. ఎం కావాలనుకుంటామో అదే అవుతాం. మంచి ఆలోచనలు మార్గాన్ని సుగమం చేస్తాయి. సాధించదల్చుకున్న లక్ష్యానికి అవసరమైన ప్రణాళిక రచించుకోవాలి. మనుషుల పట్ల, విజయం పట్ల వాస్తవిక అంచనా అవసరం. అంచనా ఉన్నపుడే అవసరమైన ప్రణాళిక ఏర్పరుచుకునే వీలుంటుంది. ఫలితాలు సాధించటానికి శ్రమ ముఖ్యం. శ్రమఏవ జయతే అన్నారు. శ్రమద్వారా విజయం లభిస్తుంది. కఠిన శ్రమ చేయడానికి సిద్ధంగా ఉండాలి. కార్యసాధనకు ఆత్మవిశ్వాసం చాలా అవసరం. అల్పత్వ భావన మనిషిని నిర్వీర్యపరుస్తుంది.

**ప్రశ్నలు :**

(i) వ్యక్తిత్వ వికాసానికి ఉపకరించేవి.

(A) నీతిశతకాలు (B) మహాకవుల సుభాషితాలు

(C) మహనీయుల సూక్తులు (D) పైవన్నీ

(ii) లక్ష్యం ఎలా ఉండాలి ?

(A) అస్పష్టంగా ఉండాలి

(B) ఆచరణ సాధ్యంగా ఉండాలి

(C) పరిమితంగా, చిన్నదిగా ఉండాలి

(D) స్వీయ అభిరుచికి స్థానం కాకూడదు

(iii) వజ్రసంకల్పం అంటే

(A) లక్ష్యాన్ని సాధించాలనే గట్టి పట్టుదల

(B) వజ్రం లాంటి కోరిక

(C) గొప్ప విలువైన కోరిక

(D) పైవేవీ కావు

(iv) ప్రణాళికలు ఏర్పరుచుకోవాలంటే

(A) సంకల్పం వజ్రంలాగుండాలి

(B) ఆలోచనలు లోతుగా ఉండాలి

(C) వాస్తవిక అంచనా అవసరం

(D) ఆర్థిక లాభాలు బాగుండాలి

(v) ఎవరి జీవితాన్నైనా ఉన్నతంగా మార్చేవి

(A) వారి సంకల్ప బలం (B) వారి ఆలోచనలు

(C) వారి కఠోర శ్రమ (D) పైవన్నీ

(vi) ఆత్మ విశ్వాసం అంటే ?

(A) వేరొక మనిషి మీద నమ్మకం ఉండడం

(B) వేరొక ఆత్మ మీద నమ్మ కం ఉండడం

(C) తన మీద తనకు నమ్మకం ఉండడం

(D) ఎవరి ఆత్మల మీద వారు ఉండడం

**లేదా (OR)**

(ఆ) వర్ణనా ప్రాధాన్యం కలది ప్రబంధం. పద్దెనిమిది రకాల వర్ణనలతో కూడినది ప్రబంధం. కవిఊహల్లో తప్ప వాస్తవానికి అనుభవంలో లేని వాటిని ప్రబంధ కవులు వర్ణిస్తారు. సరోవరంలో హంసలుంటాయని, చకోరపక్షులు వెన్నెల తాగుతాయని, చాతకపక్షి వాన నీటిని మాత్రమే తాగుతుందని, స్త్రీల స్పర్శ వల్ల పూవులు పూస్తాయని ప్రబంధాలలో వర్ణించబడుతుంది. పురాణాది రచనలనుంచి కథను గ్రహించి విస్తరించి వ్రాయటం ప్రబంధ లక్షణం. ఈ కథావస్తువు లేదా ఇతివృత్తం ప్రఖ్యాతం కావచ్చు, కేవలం కల్పితం కావచ్చు లేదా మిశ్రమం కావచ్చు. సామాన్యంగా ప్రబంధాలలో కథ ఏకనాయకాశ్రయమై ఉంటుంది. ఎన్ని ఉపకథలున్నా ఏక సూత్రత ఉండాలి, దాన్నే వస్త్వైక్యత అన్నారు. వస్తువు సామాన్యంగా శృంగారానికి సంబంధించి వుంటుంది. చివరికి భక్తిప్రాధాన్యం గల కథల్లో కూడా శృంగారానికే పెద్దపీట వేస్తారు.

ప్రబంధంలో నాయకుడు, నాయిక ప్రధాన పాత్రలు. వీరిచుట్టూ కథ తిరుగుతూ ఉంటుంది. ప్రబంధకవుల రచనా విధానం ప్రత్యేకమైనది. కావ్యాదిలో కృతిపతి వర్ణన, పూర్వకవి స్తుతి, కుకవినింద, దైవప్రార్థనలు గల అవతారికలు తప్పనిసరి. పాండిత్య ప్రదర్శనలో, ఊహావిహారంలో కవులు ఒకరికొకరు పోటీపడుతుంటారు. ఛందస్సులో వైవిధ్యం ప్రదర్శిస్తారు. చిత్రకవిత్వం, గర్భ, బంధకవిత్వాలపై ప్రబంధకవులకు మోజు ఎక్కువ. ప్రబంధ కవుల దృష్టి లౌకిక దృష్టి. అంటే ధర్మప్రచారం, నీతిబోధలు పురాణ కవులకున్నంతగా ప్రబంధ కవులకుండవు. ప్రబంధ శబ్దం నన్నెచోడుని కాలంనుంచి ప్రచారంలో ఉంది. నన్నెచోడుని కుమారసంభవంలో, ఎర్రన నృసింహపురాణంలో, నాచన

ఉత్తరహరివంశంలో, శ్రీనాథుని శృంగారనైషధంలో, పినవీరన శృంగార శాకుంతలంలో ప్రబంధ వాసన గుబాళించినా అవి సమగ్ర ప్రబంధములు కావు. శ్రీకృష్ణదేవరాయల కాలాన్ని ప్రంబధ యుగంగా పేర్కొంటారు. ప్రబంధ లక్షణాలన్నీ సమకూర్చుకున్న మొట్టమొదటి ప్రబంధం అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్రయే.

**ప్రశ్నలు :**

(i) ప్రబంధకవులు వేటిని వర్ణిస్తారు ?

(A) మూఢ నమ్మకాలు

(B) చరిత్రలోని శృంగారాంశాలు

(C) ఊహల్లోనివి, వాస్తవానికి అనుభవంలో లేనివి

(D) అనుభవంలోని వాస్తవాలు

(ii) వస్త్వైక్యత అంటే ఏమిటి ?

(A) భిన్న కథల సమ్మేళనం

(B) ఏక నాయకాశ్రయమైన ఇతివృత్తం

(C) బహు నాయకాశ్రయమైన శృంగారం

(D) అభూత కల్పనల సమాహారం

(iii) ప్రబంధాలలో వర్ణింపబడే ప్రధాన రసం ?

(A) వీరము (B) హాస్యము

(C) రౌద్రము (D) శృంగారం

(iv) ప్రబంధకవుల రచనా విధానం

(A) కృతిపతి వర్ణన, కుకవి నింద

(B) ఛందస్సులో వైవిధ్యం

(C) చిత్ర, గర్భ, బంధ కవిత్వాలపై మోజు

(D) పైవన్నీ

(v) పురాణ కవులకున్నది ప్రబంధకవులకు లేనిది ఏమిటి ?

(A) లౌకిక దృష్టి

(B) అలౌకిక దృష్టి

(C) ధర్మ ప్రచార దృష్టి

(D) పైవన్నీ

(vi) స్త్రీల స్పర్శ వల్ల పూవులు పూస్తాయనేది

(A) వాస్తవం

(B) అవాస్తవం

(C) ఊహాజనితం

(D) (B) మరియు (C)

## విభాగం బి (Section B)

**3.** ఛందస్సు – క్రింది ప్రశ్నలలో ఆరింటికి సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. *6×1=6*

(i) మూడవ గణం రగణం గా గల పద్యం ?

(A) ఉత్పలమాల

(B) చంపకమాల

(C) శార్దూలం

(D) మత్తేభం

(ii) ఛందోనియమం ప్రకారం 'మేల్గాంచు' అను పదం

(A) తగణం

(B) యగణం

(C) రగణం

(D) మగణం

(iii) చంపకమాల పద్యం మొత్తంలో ఉండే గురువుల సంఖ్య ?

(A) 26 (B) 21

(C) 28 (D) 29

(iv) క్రిందివానిలో ఇంద్రగణములేవో గుర్తించండి.

(A) మగణం, సగణం (B) యుగణం, నగణం

(C) జగణం, హగణం (D) భగణం, రగణం

(v) ప్రతిపాదంలో వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, రెండు సూర్యగణాలు వచ్చే పద్యం ఏది ?

(A) ఆటవెలది (B) తేటగీతి

(C) చంపకమాల (D) శార్దూలం

(vi) ప్రాసనియమం పాటించడమంటే

(A) పద్యంలోని నాలుగు పాదాల్లో ఒకే రకమైన హల్లు మొదటి అక్షరంగా ఉండడం

(B) పద్యంలోని నాలుగు పాదాల్లో ఒకే రకమైన హల్లు రెండవ అక్షరంగా ఉండడం

(C) పద్యంలోని నాలుగు పాదాల్లో ఒకే రకమైన హల్లు మూడవ అక్షరంగా ఉండడం

(D) పద్యంలోని నాలుగు పాదాల్లో ఒకే రకమైన హల్లు నాల్గవ అక్షరంగా ఉండడం

(vii) క్రిందిపాదం ఏ ఛందస్సుకు చెందినది ?

'గీర్వాణాకృతు లేవు రిష్డు నిను దోర్లీలన్ వెసంగిట్టి గం'

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) తేటగీతి (D) శార్దూలం

4. అలంకారాలు – క్రింది ప్రశ్నలలో ఆరింటికి సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. *6×1=6*

(i) దశరథుడు తాను ముని బాలకుని మరణానికి కారణమయ్యానని తెలుసుకొని పశ్చాత్తాపాగ్నిలో కాలిపోయాడు – ఇందలి అలంకారం ?

(A) ఉపమాలంకారం

(B) ఉత్ప్రేక్షాలంకారం

(C) రూపకాలంకారం

(D) అర్థాంతరన్యాసాలంకారం

(ii) అర్థాంతరన్యాసాలంకార లక్షణం ?

(A) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం

(B) సామాన్యాన్ని విశేషం చేత సమర్థించడం

(C) ఉపమాన ధర్మాన్ని ఉపమేయంలో ఆరోపించడం

(D) (A) మరియు (B)

(iii) ఉపమేయం యొక్క గుణాన్ని లేదా ధర్మాన్ని ఉన్నదాని కంటే అధికం చేసి చెప్పడం ఏ అలంకారం ?

(A) అర్థాంతరన్యాసాలంకారం

(B) శ్లేషాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం

(D) ఉత్ప్రేక్షాలంకారం

(iv) ఉపమేయాన్ని ............ అని కూడా అంటారు.

(A) వర్ణ్య వస్తువు

(B) అవర్ణ్య వస్తువు

(C) సార్వజనీన వస్తువు

(D) పైవేవీ కావు

(v) ఉత్ప్రేక్షాలంకార లక్షణం ?

(A) రూపసామ్యాన్ని బట్టి ఉపమానాన్ని ఉపమేయంగా ఊహించడం

(B) ధర్మసామ్యాన్ని బట్టి ఉపమానాన్ని ఉపమేయంతో పోల్చడం

(C) ధర్మసామ్యాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం

(D) రూపసామ్యాన్ని బట్టి ఉపమానానికి, ఉపమేయానికి అభేదం చెప్పడం

(vi) శ్లేషాలంకారం అంటే ?

(A) సమానార్థక పదాలతో అనేక వాక్యాల్ని కూర్చడం

(B) ఒకే వాక్యానికి ఎక్కువ అర్థాలు వచ్చేలా పదాలు కూర్చడం

(C) ఒకే భావాన్ని విస్తరించి చెప్పడం

(D) భిన్న వాక్యాలకు భిన్న అర్థాలు చెప్పడం

(vii) క్రిందివానిలో ఉపమాలంకారం గల వాక్యం ఏది ?

(A) ఆహారార్థియై బయలుదేరిన మూషికము తానే సర్పమునకు ఆహారమయ్యెను. తానొకటి తలచిన దైవమొకటి తలచును గదా !

(B) లతాలలనలు పిల్ల తెమ్మెరలకు లయబద్ధంగా నాట్యం చేయుచున్నవి

(C) ఓరాజా ! నీ కీర్తి రాజహంస వలె ఆకాశగంగలో విహరించుచున్నది

(D) చార్మినార్ శృంగములు మేఘ కన్యలను ముద్దాడుచున్నవి

**5.** ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోకి అనువదించండి : *1×5=5*

The Indian value tradition gives highest importance to the values of control over the mind and senses. Such self-discipline is considered an essential first step for making any spiritual progress. It is equally necessary for even the non-spiritual seekers who want to live a good life and grow as human persons. This tradition calls for moral control not only over outward behaviour, but also over our thoughts. Evil thoughts, even if not spoken or translated into action, block human progress and degrade the quality of life. Living the moral life is a difficult and a painful task. Self-discipline means readiness to suffer the pain necessary to live the moral life.

## విభాగం సి (Section C)

**6.** ఈ క్రింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×6=6*

(i) పెరుగుతున్న ధరలు – సామాన్యుడి జీవనం

(ii) భారతదేశం – అంతరిక్ష పరిశోధనలు

(iii) వృక్షో రక్షతి రక్షితః

(iv) క్షీణిస్తున్న సామాజిక విలువలు – యువత బాధ్యత

## విభాగం డి (Section D)

**7.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సమాధానాలు రాయండి : *2×5=10*

(i) పూర్వకాలంలోని వేడుకలు, వినోదాల గురించి తెల్పండి.

(ii) చాటు పద్యాల్లోని ప్రజాజీవనాన్ని వివరించండి.

(iii) గరిమెళ్ళ, బలిజేపల్లి రగిల్చిన స్వరాజ్య చైతన్య స్ఫూర్తిని గురించి రాయండి.

(iv) చిలకమర్తి చెప్పిన పన్నులను గురించి రాయండి.

8. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాన్ని రాయండి : *1×4=4*

(i) శత్రుత్వము చావవలయునే కాని శత్రువు చావవలయునని కోరుట యన్యాయము గదా !

(ii) వగపేటికి జలకమాడ వచ్చిన చోటన్

(iii) గాంధి కంటెను సామ్యవాదులు కలరెలోకములో

9. క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి : *1×6=6*

(i) నుతజల పూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత ! యొకబావి మేలు; మఱిబావులు నూఱిటి కంటె నొక్క స
త్క్రతువది మేలు; తత్క్రతు శతంబునకంటె సుతుండు మేలు; త
త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్

(ii) జనకుని భంగి రామ నృపచంద్రుని, నన్నును దల్లిమాఱుగాఁ
గని, కొలువంగ నేర్చు గుణగణ్యుని, లక్ష్మణు నీతిపారగున్
వినఁ గన రాని పల్కు లవివేకము చేతను బల్కినట్టి యా
వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా

10. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×5=5*

(i) 'కర్మభూమిలో పూసిన ఓ పువ్వా' పాట ద్వారా కలేకూరి ప్రసాద్ స్త్రీల దుస్థితిని వర్ణించిన విధం తెల్పండి.

(ii) మనిషిలో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి భావించారు ?

(iii) మనుషుల అనుబంధాలు ఎందుకు నాశనమౌతాయి ?

11. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాన్ని రాయండి : *1×4=4*

(i) శిశిరం నిన్ను కబళించిందా !

(ii) ధాత్రీతలనాథ ! యంత ధర్మేతరనే ?

(iii) దుర్మతి కి సముహ బరము గలదె.

12. క్రిందివానిలో ఒక ప్రశ్నకు సమగ్రంగా సమాధానం రాయండి : *1×6=6*

(i) గవేషణ నాటికలో మరణించిన వ్యక్తి ఆత్మ తిరిగి తన శరీరాన్ని పొందిన విధం తెల్పండి.

(ii) ఆశ ఖరీదు అణా నాటిక సారాంశంతో పాటు సందేశం పేర్కొనండి.

13. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమగ్రంగా సమాధానం రాయండి : *1×6=6*

(i) శతక లక్షణాల్ని తెల్పి ఏదైన ఒక భక్తి శతకాన్ని పరిచయం చేయండి.

(ii) తెలుగు నవలా స్వరూపాన్ని పేర్కొని వికాస దశను వివరించండి.

14. క్రిందివానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) చేమకూర కవితాచమత్కృతిని పరిచయం చేయండి.

(ii) రాయప్రోలు రచనావిశిష్టతను పేర్కొనండి.

(iii) శ్రీశ్రీ కవిత్వంలోని అభ్యుదయ దృక్పథాన్ని క్లుప్తంగా వివరించండి.